



# ఎమ్మెల్లే క్యాంప్ కార్యాలయం లో గ్రామ సర్పంచులకు, ఉప సర్పంచులకు, వార్డ్ మెంబెర్ లకు సత్కరించిన రామగుండం ఎమ్మెల్యే రాజ్ ఠాగూర్


**పెద్దపల్లి జిల్లా, డిసెంబర్ 26 (డి డి 9 వార్త):**

మేజర్ గ్రామపంచాయతీలకు రూ. 10 లక్షలు,చిన్న గ్రామ పంచాయతీలకు ఐదు లక్షల నిధులను సీఎం రేవంత్ రెడ్డి నిధుల నుంచి నేరుగాసర్పంచు లకు రామగుండం ఎమ్మెల్యే రాజ్ ఠాగూర్

పెద్దపల్లి జిల్లా అంతర్గాం, పాలకుర్తి మండలంలోని వివిధ గ్రామాల గ్రామ సర్పంచ్, ఉప సర్పంచ్, వార్డు సభ్యులకు ఆత్మీయంగా ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం లో రామగుండం ఎమ్మెల్యే రాజ్ ఠాగూర్ సన్మానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతురాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఏర్పాటు చేసిన ప్రజా పాలన నేపథ్యంలో ప్రజల వద్దకే సంక్షేమ ఫలాలు అందించాలని సూచించారు.అలాగే ప్రభుత్వం మేజర్ గ్రామపంచాయతీలకు రూపాయలు పది లక్షలు, చిన్న గ్రామపంచాయతీలకు ఐదు లక్షల రూపాయలు నిధులను సీఎం నిధుల నుండి నేరుగా సర్పంచులకు అందజేస్తున్నట్టు తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో పట్టణ ప్రాంతాలతో పాటు గ్రామీణ ప్రాంతాల అభివృద్ధిపై రాష్ట్ర ప్రభుత్వం దృష్టి సారించాలని అన్నారు.ఈ నేపథ్యం లో నే రైతులకు సాగు, తాగు నీరు అందించడంతో పాటు సకాలంలో పంట పండించేందుకు తగిన సహకారంఅందిస్తున్నామన్నారు.అదే విధంగా పంట దిగుబడికి సంబంధించి గిట్టుబాటు ధరను రైతులకు అందించేందుకు రేవంత్ రెడ్డి ప్రభుత్వం సిద్ధంగా ఉందన్నారు. రైతులను సంపన్నులుగా చేసేందుకే కాంగ్రెస్ ప్రభుత్వం ప్రత్యేక ప్రణాళికలు చేపట్టిందన్నారు. సన్న చిన్న కారు రైతులను సర్కారు అన్ని విధాలుగా ఆదుకుంటుందని పేర్కొన్నారు. గ్రామాలలో అభివృద్ధి సాధిస్తేనే దేశం అభివృద్ధి సాధిస్తుందనే ఉద్దేశంతో గ్రామీణ ప్రాంతాలపై ముందుగా అభివృద్ధి చేస్తున్నామన్నారు.అదే క్రమంలో కొత్తగా ఏర్పాటైన పాలకులు ప్రజా సంక్షేమంతో పాటు గ్రామాల అభివృద్ధిని దృష్టిలో పెట్టుకొని పని చేయాలన్నారు. ప్రజలు ఇచ్చిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని సమస్యలు లేని పల్లెలుగా తీర్చిదిద్ది ఆదర్శ గ్రామాలుగా రూపుదిద్దాలని సూచించారు. అదేవిధంగా గ్రామాల అభివృద్ధికి తన వంతు పూర్తి సహకారాన్ని అందించేందుకు సిద్ధంగా ఉన్నామన్నారు.ఈ కార్యక్రమంలో రామగుండం ఎమ్మెల్యే రాజ్ ఠాగూర్ సతీమణి మనలీ ఠాగూర్, వివిధ గ్రామాల సర్పంచు లు, ఉప సర్పంచు లు, వార్డు సభ్యులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, వివిధ విభగల అధ్యక్షులు పాల్గొన్నారు.

# వెలుతుర్లపల్లి సర్పంచ్ శారదకు ఘన సన్మానం

**డీ డీ 9 వార్త, ములుగు బ్యూరో :**



ఇటీవల జరిగిన గ్రామ సర్పంచ్ ఎన్నికలలో గెలిచిన వెలుతుర్లపల్లి గ్రామ సర్పంచ్ బొజ్జ శారద జగన్మోహనరావు లకు శారద పూర్వ విద్యార్థులయిన స్నేహితులు గురువారం ఘనంగా సన్మానించారు. జిల్లాలోని మంగపేట మండలం రాజుపేట గ్రామంలోనీ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 1986 87 సంవత్సరం పదో తరగతి వరకు ఆమె చదువుకోవడంతో అప్పటి బ్యాచ్ కు చెందిన సహచర విద్యార్థులు అందరూ కలిసి కలివిడిగా ముచ్చటించారు. ఈ సందర్భంగా శారద స్నేహితులు మాట్లాడుతూ బోజ్జా శారద మొదటి నుండి చదువులతో పాటు క్రీడలలోనూ మెండుగా రాణించేదని స్నేహితులు తెలిపారు. అంతే కాకుండా ఆమె స్నేహానికి అత్యంత విలువనిస్తూ తోటి మిత్రుల కష్టాలను గుర్తిస్తూ వారి అవసరాలకు తగ్గట్టుగా మెలుగుతూ ధైర్యంగా ఉండాలని హితబోధ చేసే వారిని పేర్కొన్నారు. చిన్నప్పటినుండి ప్రజలకు ఏదో రకంగా సేవ చేయాలనే తపనతో ఆమె ఆలోచనలు ఉండేవని అందుకు అనుగుణంగానే ఈరోజు గ్రామ సర్పంచ్ గా గెలిచి ప్రజలకు సేవ చేసే అదృష్టం శారదకు దక్కిందని స్నేహితులు ఆనందపడ్డారు. ఇంకా మున్ముందు కూడా రాజకీయాలలో అత్యున్నత పదవులు అధిరోహించి ప్రజలలో మంచి పేరు తెచ్చుకొని ప్రజాసేవ కోసం పాటుపడాలని స్నేహితులు కోరారు. ఈ సందర్భంగా సర్పంచ్ దంపతులను పూలమాల బొకేలతో శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో అప్పటి మిత్రులు మోర్తల. సిద్ధారెడ్డి, ముమ్మిడి.రాంబాబు,నలుకుర్తి. వెంకటలక్ష్మి,గూడపాటి. కనకదుర్గ,సోమ. లీలావతి, బొజ్జ.సావిత్రి,గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ వీరుల చరిత్రలు బయటికి రావాలి

**డీ డీ 9 వార్త, ములుగు బ్యూరో :**

తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట తొలి అమరుడు దొడ్డి కొమరయ్య సినిమా నిర్మాణంలో భాగంగా శుక్రవారం నాడు ములుగు జిల్లా కేంద్రంలో ఉన్న విశ్రాంతి ఉద్యోగస్తుల భవనంలోకుమార్ పాద్య అధ్యక్షతన దొడ్డి కొమరయ్య సినిమా మీటింగ్ ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా చిత్ర దర్శకులు ఎం సేనాపతి మాట్లాడుతూ తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటంలో ఎంతోమంది తెలంగాణ బిడ్డలు నేలకొరిగారు కానీ ఇప్పటికీ వారి చరిత్రలు బయటికి రాలేకపోయాయి.అందుకే దొడ్డి కొమరయ్య సినిమా ద్వారా ఆనాటి చరిత్రను నేటి తరానికి, ముందు తరాలకి అందించాలన్న ఆలోచనతో ప్రజల్ని భాగస్వాములు చేస్తూ ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నామని అన్నారు.ఈ కార్యక్రమంలో చిలువేరు రామచందర్ , కుసూరి సదానందం, ధరావత్ రామ్ చందర్ నాయక్,పోరిక పోమా నాయక్,అజ్మీర శ్యామల్ నాయక్,మూడ్ కసన్ సింగ్,కొర్ర రాజు నాయక్,పోరిక రాహుల్ నాయక్,గుగులోత్ తిరుపతి,రత్నం ప్రవీణ్, బానోత్ అనిల్,బానోత్ రవీందర్, పోరిక కిషోర్,అజ్మీర దేవ్ సింగ్,చంటి తదితరులు పాల్గొన్నారు.



# ది తెలంగాణ క్రికెట్ తుది జట్టు

**డీ డీ 9 వార్త, ములుగు బ్యూరో :**

ది తెలంగాణ క్రికెట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించబోయే గోల్డ్ కప్ 2025 సంవత్సరానికి , సీనియర్ క్రికెటర్ల 2020 ఈస్ట్ జోన్ అంతర్ జిల్లాల క్రికెట్ టోర్నమెంట్ కి తుది జట్టుని ప్రకటిస్తున్నట్టు ములుగు జిల్లా క్రికెట్ అసోసియేషన్ అధ్యక్షులు శ్రీ చింతలపూడి భాస్కర్ రెడ్డి మరియు కోచ్ లకావత్ రాణాప్రతాప్ ఒక ప్రకటనలో తెలిపారు. ఎంపిక చేసిన జట్టు ఈ నెల 27 వ తేదీన (రేపు) కాకతీయ యూనివర్సిటీ వేదికగా రాష్ట్రస్థాయి పోటీల్లో పాల్గొంటుంది.

**జట్టు సభ్యులు**

1 మహేష్, 2 నరేందర్
3 అఖిల్
4 సూర్య ప్రకాష్
5 విష్ణు
6 అనురాగ్ అభినవ్ నాయక్
7 రాకేష్
8 రాహుల్
9 శ్రీనివాస్
1o. సుభిక్షన్
11. రాజేష్
12 ఉమేష్ యాదవ్
13. అజయ్
14 రాజు
15 రాజేష్
16 పవన్



# సిపిఐ శత జయంతి ఉత్సవాలను జయప్రదం చేయండి

- **సిపిఐ సహాయ కార్యదర్శి రవీందర్**

**డీ డీ 9 వార్త, ములుగు బ్యూరో :**

భారత కమ్యూనిస్టు పార్టీ అవిభవించి నేటికీ వంద సంవత్సరాలు పూర్తి చేసుకుని నూట ఒకటో సంవత్సరంలోకి అడుగుతున్న సందర్భంలో, ములుగు జిల్లాలోని ములుగు,మల్లంపల్లి, వెంకటాపూర్,,గోవిందరావుపేట్,తాడువాయి, ఏటూరునాగారం, మండల కేంద్రాలలో సిపిఐ పార్టీ ఆవిర్భావ దినోత్సవాల జెండాలు ఆవిష్కరించి ప్రారంభించుకోవడం జరిగినది,,ఈ సందర్భంగా ములుగు జిల్లా కేంద్రంలోని వ్యవసాయ మార్కెట్ యార్డు వద్ద జరిగిన 100 సంవత్సరాల జెండా ఆవిష్కరణలో పాల్గొన్న సిపిఐ పార్టీ జిల్లా సహాయ కార్యదర్శి జంపాల రవీందర్ గారు మాట్లాడుతూ భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ 1925 డిసెంబర్ 26వ తేదీన ఆవిర్భవించిన నాటి నుండి కార్మికుల హక్కుల కోసం, వేతనాల పెంపు కోసం, సమ్మె హక్కు కోసం, సంఘాలు ఏర్పాటు చేసుకోవడం కోసం ఉపాధి హామీ చట్టం కోసం అటవీ హక్కుల చట్టం కోసం ఉద్యోగ భద్రత కోసం అనేక పోరాటాలు నిర్వహించి సాధించిన పార్టీ సిపిఐ అన్నారు అందుకోసమే కార్మిక వర్గంలో రైతాంగం దృష్టిలో బడుగు బలహీన వర్గాల రక్షణలో 100 సంవత్సరాలుగా కొనసాగుతూనే ఉంది అన్నారు. ఈ 100 సంవత్సరాలలో అనేకమైన పార్టీలు ఆవిర్భవించి నశించి పోవడం కూడా జరిగింది అన్నారు. అందుకే వర్గ దృక్పథం కోసం పోరాడుతున్న పార్టీని ప్రస్తుతం మత రాజకీయాలతోనే కుల రాజకీయాలతోనే మత ఘర్షణలు సృష్టించి దేవుళ్ళ దయ్యాల పేరుతోనే ప్రజల మధ్య ఘర్షణలు సృష్టిస్తూ అధికారమే లక్ష్యంగా పని చేస్తున్న మతవాద పార్టీని కేవలం కార్పొరేట్ యాజమాన్యాల కోసం బ్రతుకుతున్న మనువాద పార్టీని అంతమొందించడం కోసం ప్రజల ప్రజలకు రక్షణగా ఉండాలంటే అది కేవలం సిపిఐ పార్టీతోనే సాధ్యం అవుతుంది అన్నారు. కనుక ప్రజలందరూ ఎర్ర జెండాలు అధికారంలో రావడానికి కృషి చేయాలని అప్పుడు మాత్రమే సామాన్య ప్రజలు సుఖసంతోషాలతో ఉంటారని అభివృద్ధి అంటే మేడలు మిద్దెలే కాదు ప్రజలలో జీవనశక్తి పెరగడం కోసం పనిచేయాలి అన్నారు,,ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారు లావుడియా రాములు,, చింతలపల్లి రవి,నరసయ్య,, లంకల పెల్లి రవి,వీరన్న, శ్రావణ్, సాంబయ్య, జంపయ్య, శంకర్, కుమార్, ఆకాష్,నరేష్, సారంగం, కుమార్, అరవింద్, తదితరులు పాల్గొన్నారు.